

4లో

# అవినీతి రహిత ప్రజా పాలనే ధ్యేయం




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 9 డిసెంబర్ 2025 | పేజీలు : 10




# హోరా హోరీ



## సర్పంచ్ నువ్వా.. నేనా..

- పోటాపోటీగా ఎన్నికల ప్రచారం
- ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో బిజీ
- గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల వ్యూహాలు
- పల్లెల్లో ఊపందుకున్న రాజకీయ వేడి

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం హోరా.. హోరీగా సాగుతుంది. పల్లె పగ్గాలు చేజిక్కించుకునేందుకు అభ్యర్థులు ఎవరికి వారు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థులను ఓటమిపాలు చేసేందుకు తమదైన శైలిలో కృషి చేస్తున్నారు. సర్పంచ్ నువ్వా.. నేనా అనే విధంగా పోటీ తత్వంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తుండటంతో పల్లెల్లో రాజకీయ వేడి ఊపందుకుంది.

మెదక్ (ప్రజాజ్యోతి)









3లో

# పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

అన్ని మండల కేంద్రాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు



## పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి) 08 డిసెంబర్ 2025**
పోస్టల్ బ్యాలెట్ ను ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది, సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు .టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు ఎన్నికల విధులు నిర్వహించేవారు,సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చే వారిని ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్నియోజకవర్గంలో గెలిచే పంచాయతీలకు 25 లక్షలలు
## మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**రామాయంపేట ప్రజా జ్యోతి డిసెంబర్ 8**
స్థానిక, ఎన్నికల్లో భాజపా బలం పెంపుపై పార్టీ శ్రేణుల్లో చంరంకంధనం కనిపిస్తోంది.గ్రామాల్లో అభి. వృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, భాజపా అభ్యర్థులను గెలిపించిన పంచాయతీలకు ?25 లక్షల నిధులు మంజూరు చేస్తానని ఎంపీ రఘునందన్‌రావు స్పష్టంచేశారని రామాయంపేట మండల భాజపా అధ్యక్షుడు గొల్లపల్లి నవీన్ గౌడ్ తెలిపారు.ఈ మేరకు ఎంపీ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను భాజపా అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, కాలువలు, కమ్యూనిటీ భవనాల అభివృద్ధికి ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు.ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చేలా కేంద్ర నిధులను పార్లమెంట్ పరిధిలో సమర్థంగా ఉపయోగిస్తున్నామని నవీన్ గౌడ్ చెప్పారు.పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా దర్గా హజ్రత్ సయ్యద్ మారూఫ్ హుస్సేన్ తుర్కి దక్కన్ 767 ఉరోస్ ఉత్సవాలు

## తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మోహమ్మద్ ఇమ్రాన్



**జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** కోహిర్ మండల్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ మారూఫ్ హుస్సేన్ తుర్కీ కోహీర్ దక్కన్ 767 దర్గా జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి దర్శించుకున్నారు. దర్గాకు గంధం, స్వీట్లు, పండ్లు, చెద్దర్ కప్పి ప్రత్యేకంగా నైవేద్యం సమర్పించారు. పీర్ల దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, దువాలు నిర్వహించగా, సమస్త ప్రజల శాంతి, అభ్యుదయానికి ప్రార్థనలు చేశారు. జాతర సందర్భంగా దర్గా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అన్నదాన కార్యక్రమం, నీరు, వైద్య శిబిరం వంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై చేరి ఈ పుణ్యోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తి, ఐక్యత, సౌభ్రాతృ త్వానికి ప్రతీకగా నిలిచిన ఈ జాతర శోభాయమానంగా సాగింది. ఈ కార్యక్రమంలో దర్గా వారసులు గఫ్ఫర్ బై,, మొహమ్మద్ వజీర్ అలీ ,,మహమ్మద్ ఇమ్రాన్,, అబ్దుల్ సత్తార్ ముజాహిద్ ,,మహమూద్ రహీం పెద్దగుళ్ల నారాయణ మాదినం శివప్రసాద్ కొండాపురం నరసింహులు మాజీ సర్పంచ్ బీ వీరేశం ప్యార్ల దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో కాంగ్రెస్ అభ్యర్థి పాగా వేసినా?



## అభివృద్ధి కోసం ముందు ఉంటాను,,,
## సర్పంచ్ పోటీలో యువ నాయకుని ప్రభంజనం,,,,,
## ప్రచారంలో దూసుకు వెళ్తున్న రామ్‌కి

**రామాయంపేట ప్రజా జ్యోతి డిసెంబర్ 8**
చైతన్యవంతమైన రాజకీయ గ్రామం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట సంచనాల ఎన్నికలు నుండి కూడా కొనసాగడం ఆనవాయితీగా వస్తుంది.

అక్కన్నపేట ఓటర్ల నాడి అంతు పట్టడం కూడా అసంభవమే పోటీలో ఏడుగురు సర్పంచ్ కి అభ్యర్థులు పోటీ చేస్తున్న బిజెపి బలపరుస్తున్న యాదగిరి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి నమూల్లా సందీప్ తోపాటు కాంగ్రెస్ అభ్యర్థి తాటిపల్లి రామ్ కి యువకునిగా రంగంలో ఉండగా రిమోట్ గుర్తుతో ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నాడు. ముఖ్యంగా రామ్ కి వివాదాలకు దూరంగా ఎలాంటి సాంస్కృతిక సమాజ కార్యక్రమాలు కూడా ముందుంటాడని అతని సహచరులు తెలుపుతున్నారు. క్రికెట్ క్రీడాకారుడుగా యువతరంలో మంచి స్థానాల్లో ఉండడంతో గెలిపించడానికి అత్యధిక శాతం ముందుకు వస్తున్నారు.ఈ ముక్కోనపు బలమైన అభ్యర్థుల మధ్య రసవత్తరమైన పోటీ కొన సాగుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

# జహీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గడ్డం జనార్ధన్

## శాలువాతో సన్మానిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )పట్టణం పద్మశాలి సంఘంలో పద్మశాలి సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి రమేష్ బాబు సహాయ ఎన్నికల అధికారి కోడిపాక నాగరాజు నిర్వహించగా అధ్యక్షుడిగా గడ్డం జనార్ధన్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. పద్మశాలి సంఘం మొత్తం ఓటర్లు 2006 ఉండగా పోలైన ఓట్లు 1497 ఇందులో గడ్డం జనార్ధన్ 1041 ఓట్లు, దార శ్రీనివాస్ 435 ఓట్లు వచ్చాయి. గడ్డం జనార్ధన్ 606 ఓట్లతో భారీ మెజార్టీతో గెలుపొందాడు. రిజెక్ట్ అయిన ఓట్లు 21 ఉన్నాయి అని ఎన్నికల అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం జనార్ధన్ మాట్లాడుతూ జహీరాబాద్ పద్మశాలి సంఘానికి రెండవ సారి అధ్యక్షునిగా ఎన్నికైనందున పద్మ శాలి సంఘం అభివృద్ధికి మార్కండేశ్వర మందిర్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియ జేశారు. ఈ ఎన్నికలలో కృషి చేసిన జహీరాబాద్ పద్మశాలి సంఘం సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమ చంద్ర శేఖర్, రంగ అరుణ్, దండి విట్టల్, అప్పం శ్రవణ్, పండల జగదీష్, రాములు నేత, కొండా శివరాజ్, పండాల రమేష్, పండాల కృష్ణ, కె లక్ష్మణ్, అప్పం రమేష్, ప్రభు, గడ్డం పాండు, విజయ్, అప్పం శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, డిసెంబర్ 08, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : -** ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని,పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.

సదాశివపేట మండలం మద్దికుంట చౌరస్తాలోని కింగ్స్ ఫంక్షన్ హాల్ లో మొదటి దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి కీలకమైన పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ నిర్ణీత సమయంలోపు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఓటరు జాబితాను అనుసరిస్తూ ఓటర్లను నిర్ధారించి, వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలాన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్ అధికారి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, తహసిల్దార్ల తహసిల్దార్ బాల్ రాజ్, ఎంపీడీవో లక్ష్మి, ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్, తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా మొదటి దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సంగారెడ్డి మండలాల ప్రైసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు



**సంగారెడ్డి,డిసెంబర్ 8 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి:** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించు కునేలా ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు

రాష్ట్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.

మొదటి దశ ఎన్నికలు నిర్వహించనున్న గుమ్మడిదల, హత్నూర ,కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట, సంగారెడ్డి మండలాలల్లో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులందరూ ఈ నెల 9 వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఓటు వేయాలని కోరారు.అదే విధంగా రెండవ దశలో ఎన్నికలు జరగనున్న అందోల్, చౌటకూర్, ఝురాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్ పల్లి, జహీరాబాద్ మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు డిసెంబర్ 10 నుండి 12 వ తేదీలోపు సంబంధిత మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మూడవ దశ ఎన్నికలు జరగనున్న కల్హేర్, కంగిటి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్

మండలాల లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో డిసెంబర్ 13 నుండి 15వ తేదీ లోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఆయా ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో నిర్ణీత తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.



## రూ. 1.50 లక్షల నగదు పట్టివేత
### ఎస్ ఐ. రవి గౌడ్.

**కల్హే ర్. 8. డిసెంబర్ ప్రజా జ్యోతి.**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రంలో కల్హేర్ లోని మాసంపల్లి గ్రామ నుంచి కల్హేర్ మండల కేంద్రనికి వెళ్తున్న సందర్భముగా ద్విచక్ర వాహనంపై వస్తున్న అనిల్ గౌడ్ అనే వ్యక్తి వద్ద లక్షన్నర నగదు పట్టుకొని సీజ్ చేశాం. గ్రామపంచాయతీ ఎన్నికల తనిఖీల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో బైక్ పై లక్షన్నర నగదుతో వస్తున్న వ్యక్తిని తనిఖీ చేయగా ఆయన వద్ద ఉన్న నగదును సీజ్ చేశాం. ఈ నగదును సరైన ఆధారాల పత్రాలు సమర్పిస్తే తిరిగి చెల్లిస్తాం. గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు 50 వేలకు మించి నగదు ఎవరు తమ వెంట తీసుకెళ్ల వద్దని హెచ్చరిస్తున్నాం. కల్హే ర్. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ తెలిపారు ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రతి ఒక్కరు రాష్ట్ర ఎన్నికల ఇబ్బందులను అనుసరించి నడుచుకోవాలని తెలిపారు.

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది



## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 8 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఉద్బోధించారు.

సోమవారం కలెక్టర్ సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కాలేజీలోని విద్యా, మౌలిక వసతుల పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కాలేజీ ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, కోర్సుల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు.

కాలేజీ మొత్తం విస్తీర్ణం, విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న కోర్సులు, రోజు వారి హాజరు, బోధన విధానం తదితర వివరాలను కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం క్లాస్‌రూమ్‌లలోకి వెళ్లి బోధనా ప్రక్రియ ఎలా సాగుతోంది, సిలబస్ పూర్తయిందా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

కాలేజీకి హాస్టల్ వసతి ఉంటే మరింత మంది విద్యార్థులు కళాశాలలో చేరే అవకాశముందని కళాశాల సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ హాస్టల్ ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటా మన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులందరికీ తమకంటూ ఒక స్పష్టమైన లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలగా, క్రమశిక్షణతో చదివితే, తప్పకుండా ఉన్నత స్థాయికి ఎదగ వచ్చున్నారు. విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అన్నారు. ప్రతి అవకాశం వినియోగించు కుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భనలో తహసిల్దార్ బాల్ రాజ్ ,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి రహిత ప్రజా పాలనే ధ్యేయం

## నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవరెడ్డి..
## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అసురి చంద్ర మురళి పంతులు గారిని గెలిపించండి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**
నారాయణఖేడ్ నియోజకవర్గం లో అతిపెద్ద గ్రామపంచాయతీ పెద్ద శంకరంపేట అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. సోమవారం పెద్ద శంకరంపేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అసురి చంద్ర మురళీ కి మద్దతుగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ గత పదేళ్లుగా పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీలో ఫేక్ రసీదు పుస్తకాలు తయారు చేసి బిల్లులను నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని విమర్శించారు.. పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీలో అవినీతి రహిత పాలన అందించేందుకు ఎమ్మెల్యేగా నేను బాధ్యత తీసుకుంటానని అన్నారు.. గ్రామంలో డ్రైనేజీలు నిర్మాణం, సిసి రోడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఎస్ జి ఎఫ్ నిధుల ద్వారా మండలంలోని ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యలు కృషి చేశామని తెలిపారు.. ప్రధాన ఎన్నికల హామీగా పేర్కొన్న పెద్ద శంకరంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ఇప్పటికే వివరించామని తెలిపారు.. మండలంలో ప్రజల ఆరోగ్య అవసరాలను దృశ్య 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రతిపాదన పై మాత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.. ఆస్పత్తి ఏర్పాటుకు కావలసిన చర్యలు త్వరలో జరుగుతాయని వెల్లడించారు.. పెద్ద శంకరంపేట లైబ్రరీ నిర్మాణానికి 20 లక్షల ప్రణాళిక సిద్ధం చేశామని కాంపౌండ్ వాల్,మిని వాటర్ ట్యాంక్, టాయిలెట్స్ మరమ్మతు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.. మండలంలో విద్యుత్ సమస్యల నివారణకు ప్రత్యేక నిధుల ద్వారా 65 లక్షలు మంజూరు చేయించామని పెద్ద శంకరంపేట కేంద్రంలో నేషనల్ హైవే పై ఇరిగేషన్ బంగ్లా నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలతో జీవ దశలో ఫైల్ ఉన్నట్లు వెల్లడించారు.. మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించే బాధ్యత మాపై ఉందని తెలిపారు.. గ్రామంలో వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి అసురీ చంద్ర మురళీ, మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి, రాయిని మధుసూదన్, దానం పల్లి నారా గౌడ్, విగ్రహం వేణుగోపాల్ గౌడ్, దాచే సంగమేశ్వర్, రాజేందర్ గౌడ్, సుభాష్ గౌడ్, పల్లెబోయిన పున్నయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఏకగ్రీవమైన సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

**జహీరాబాద్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ మండల** మొగుడంపల్లి మండలం పడియాల్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా వాసుదేవ్, ఉప సర్పంచ్ గా అర్జున్ చౌహాన్ ఇతర వార్డ్ మెంబర్ లను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వారిని సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ లుగా ఎన్నుకున్న నేపథ్యంలో గ్రామస్థులకు శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఝరసంఘం మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, మాజి ఎంపీటీసీ కిషన్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కొండాపూర్ తాసిల్దార్.

## “ప్రశాంతమైన, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ.. ప్రజలు సహకరించాలని కోరుతున్నాం

**తహసిల్దార్ అశోక్.**





**కొండాపూర్** ప్రజా జ్యోతి గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ 11వ తేదీన జరగబోయే పోలింగ్ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ అశోక్ సోమవారం పరిశీలించారు. ఏడు పోలింగ్ కేంద్రాలకు చుట్టు ప్రహరీ గోడలు లేనట్లు గుర్తించిన అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ, “మండలంలో ఎలాంటి సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయా? స్థానికంగా పాత వివాదాలు ఉన్నాయా? అన్న అంశాలన్నీ విచారణ చేశాం. పోలింగ్ పూర్తిగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నాం. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం” అని స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా. మండల గ్రామీణ ప్రాంత ప్రజలకు కల్హేర్ పోలీసుల ప్రజలకు విజ్ఞప్తి

**కల్హే ర్. 8. డిసెంబర్ (ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ. గ్రామంలో శాంతి%-%భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నియమాలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి ఓటరు కు విజ్ఞప్తి పోలీస్ శాఖ నిబంధనలను సూచనలను పాటించగలరని ప్రజలకు సూచనలు ఎన్నికలు శాంతియుతంగా జరగాలి. ఎవ్వరూ గొడవలకు పాల్పడరాదు. ఓటు కొనడం%-%అమ్మడం చట్టపరంగా పెద్ద నేరం. ఎక్కడైనా ఇటువంటి ప్రయత్నాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. రాత్రివేళ గుంపులుగా తిరగడం, మద్యం సేవించి గొడవలు చేయడం పూర్తిగా నిషేధం. రాజకీయ ఒత్తిడి, బెదిరింపులు, బలవంతపు చర్యలు ఎవరూ చేయరాదు. జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలి.

సోషల్ మీడియాలో పుకార్లు, రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు వార్తలు%-%వీడియోలు పంచిత చట్టపరంగా చర్యలు తప్పవు. పోలీసులు చేసే పహారా మీ భద్రత కోసం. ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే డయల్ ఏ100 కు సమాచారం ఇవ్వాలి.యువత శాంతి-భద్రత పరిరక్షణలో ముందుండాలి. ప్రలోభాలు, రెచ్చగొట్టే సందేశాలు చూసి ఆవేశానికి లోనుకాకండి.

కూడళ్ల వద్ద గుంపులుగా నిలబడడం, గొడవలకు దిగడం నేరం. కేసులు పడితే భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రభావం ఉంటుంది. బైండ్ ఓవర్ పడినవారికి భవిష్యత్తులో చిన్నగొడవ జరిగినా పెద్ద కేసుగా మారే అవకాశం



ఉంటుంది – జాగ్రత్తగా ఉండాలి.

మహిళల భద్రతకు ప్రత్యేక సూచనలులి

మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ పహారాలు ఏర్పాటు చేశారు. అసభ్య ప్రవర్తన, వేధింపులు, బెదిరింపులు ఏవైనా జరిగితే వెంటనే షీ టీమ్ కు ఫిర్యాదు చేయాలి. పోలింగ్ కేంద్రాల్లో మహిళల కోసం ప్రత్యేక సహాయక బృందాలు ఉంటాయి. ఎలాంటి సంకోచం లేకుండా సహాయం కోరండి.

అభ్యర్థులు. ప్రచార కార్యకర్తల కోసం సూచనలులి ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీలు తీయడానికి గానీ మైకులు పెట్టడానికి గానీ తాసిల్దార్ గారి అనుమతి అవసరం లేని యెడల చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది ఎన్నికల ప్రచారం, సమావేశాలు, ర్యాలీలు అనుమతుల్లో పేర్కొన్న పరిమితులలో మాత్రమే చేయాలి.

కులం, మతం, వర్గాల ఆధారంగా ప్రచారం చేయడం, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం నిషేధం. రాత్రి అర్ధరాత్రి తర్వాత సౌండ్‌తో ప్రచారం చేయరాదు. మీటింగ్‌లకు ముందుగా అనుమతి తప్పనిసరి. ఓటర్లకు డబ్బు, మద్యం, బహుమతులు ఇవ్వడం పెద్ద నేరం – అభ్యర్థిత్వం రద్దు అయ్యే అవకాశం ఉంటుంది.

ప్రచార వాహనాలు, సౌండ్ బాక్స్‌లను అనుమతులకు అనుగుణంగా తనిఖీకి సిద్ధంగా ఉంచాలి. ప్రత్యర్థులను రెచ్చగొట్టే చర్యలు పూర్తిగా నిషేధం.

ఇళ్లకు వెళ్లి ఓటర్లను బెదిరించడం, ఒత్తిడి చేయడం, మానసిక ఒత్తిడి పెట్టడం చట్టపరంగా నేరం. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు ఏర్పరచి వాతావరణాన్ని దెబ్బతీయరాదు. ఓటర్లను తరలించడం, నియంత్రించడం, వారి ఓటు స్వేచ్ఛపై ప్రభావం చూపడం నేరం.

. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే అభ్యర్థులపై విచారణ, కేసులు, అభ్యర్థిత్వ రద్దు వంటి చర్యలు జరుగుతాయి. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే వీడియోలు పెడితే ఐటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటారు.

అత్యవసర సూచన నగదు రవాణా ఎవరైనా 50,000 రూపాయలకు మించి నగదు తీసుకెళుతున్నప్పుడు తప్పనిసరిగా ఆ నగదుకు సంబంధించిన ఆధారాలు వెంట పెట్టుకోవాలి. లేకపోతే ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు ఆ నగదును సీజ్ చేస్తారు.ఎన్నికలు ప్రజల కోసం ు శాంతిని కాపాడండి, నిబంధనలు పాటించండి, తప్పు చేసిన వారిని భయపడకుండా పోలీసులకు తెలియజేయండి.” తమ సమీప పోలీస్ స్టేషన్ను ఫిర్యాదు చేయండి.

**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్**

**కల్హేర్ పోలీస్ స్టేషన్**

# ఏడాది జైలు శిక్ష.. 7 వేలు జరిమానా

## జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 08: **చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో ఇద్దరికీ 1 సంవత్సరం జైలు శిక్ష మరియు ఒక్కోకరికి 7000 రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు**జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు తెలిపారు.మహ్మద్ రిజ్వాన్ మరియు సాబీర్ మియా అనే ఇద్దరు వ్యక్తులు చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించిన అశ్లీల వీడియోలు, ఫోటోలు తమ వద్ద భద్రపరచి, వాటిని ఇతరులకు పంపినట్లు విచారణలో తెలింది. పక్క సమాచారం అందిన వెంటనే స్పందించిన షీ టీమ్ సిబ్బంది ఇద్దరినీ గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం 14 మే 2022న తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యాదగిరిరెడ్డి కేసు



నమోదు చేశారు. అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సీఐ శ్రీధర్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి, అవసరమైన సాక్ష్యాలను సేకరించి కోర్టుకు సమర్పించారు. కేసు విచారణలో నిందితులపై ఆరోపణలు స్పష్టంగా రుజువుకావడంతో, జిల్లా ఫస్ట్ క్లాస్ సెషన్స్ జడ్జి శ్రీమతి సుభావాలి ఇద్దరికీ ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.7,000 చొప్పున జరిమానా విధించిన్నారని జిల్లా ఎస్పీ తెలిపినారు.

ఈ కేసు విజయవంతంగా నడిపేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య, కోర్ట్ లైయాసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్ , కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ నాగరాజు సహకరించారు.

ఇలాంటి బాలలపై నేరాలకు పాల్పడేవారిపై మెదక్ జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, చట్టం ఎవరినీ వదలదని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు హెచ్చరించారు.శిక్ష పడడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే సహించేది లేదు

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ..

## ప్రజాస్వామ్యం నిలబెట్టే శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు

## 18 సం.. నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

## ఎలాంటి ప్రలోభలకు లోను కాకుండా స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించుకోవాలి.. . జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





**కొండాపూర్ ప్రజా జ్యోతి**

ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో నిఘా కట్టుదిట్టం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సోమవారం కొండాపూర్ మండల పరిదిలో గల పలు సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి, ప్రచారం, గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదరగొట్టాలని అన్నారు.ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టగలిగే శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్యానికి బాటలు వేయాలని ఎస్పీ గారు సూచించారు. ఈ సందర్భనలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కొండాపూర్ తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్య, సీఐ సుమన్ కుమార్, ఎస్ఐ సోమేశ్వరి, ఆర్ఐ రాజు తదితరులు ఉన్నారు.

## శివ్వంపేట మండలంలో పోలింగ్ స్టేషన్స్ పర్యవేక్షణ

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 08:**శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను తూప్రాన్ డీఎస్పీ నరేందర్,తూప్రాన్ సీఐ రంగా కృష్ణ,శివ్వంపేట ఎస్సై చల్ల మధుకర్ రెడ్డి తో కలిసి సందర్శించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరగాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వాట్సప్ సహా ఏ సోషల్ మీడియా వేదికలలోనూ ఎవరినీ ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయకూడదు, రెచ్చగొట్టే సందేశాలను పంపరాదు అని హెచ్చరించారు. అన్ని వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు పోలీసు శాఖ పర్యవేక్షణలో ఉన్నాయని అన్నారు. అధికారులు మరింతగా మాట్లాడుతూ ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో శివంపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చల్ల మధుకర్ రెడ్డి, పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.



## భక్తికి మూలం ధ్యానం చెడును విసర్జించడమే అయ్యప్ప దీక్ష సందేశం విశ్వనాథ గురుస్వామి పోతుల సంగారెడ్డి సగృహంలో ఘనంగా అయ్యప్ప స్వామికి సన్మానం





**నారాయణఖేడ్ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని ఫుల్ కుర్తి గ్రామంలో సోమవారం సాయంత్రం పోతుల సంగారెడ్డి కుటుంబ సమేతంగ రాము, విశ్వనాథ గురు స్వాములకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురు స్వామి రాము, విశ్వనాథ్ స్వాములు మాట్లాడుతూ..,. భక్తికి మూలం ధ్యానం అని చెడును విసర్జించడమే అయ్యప్ప దీక్ష సందేశం అని విశ్వనాథ గురుస్వామి తెలిపారు. రాము గురుస్వామి విశ్వనాథ గురు స్వామి ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల గా సంగారెడ్డి నుండి శబరిమల వరకు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటా భక్తులు పెరుగుతున్నారని తెలిపారు. పాదయాత్ర ద్వారా శరీర అవయవాలు కదలడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. భక్తి మార్గంలో స్వామికి ధ్యానం చేస్తూ నడవడం వల్ల ఆత్మ శుద్ధి అయి పవిత్రంగా మనసు మారుతుంది అన్నారు. మంచిని స్వీకరించి చెడును అంతమొందించ డానికి ఈ పాదయాత్ర ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. ఆత్మ శుద్ధి భక్తి మార్గం ద్వారానే లభిస్తుందన్నారు శబరిమల పాదయాత్ర ముగించు కుని స్వగ్రామం వచ్చినందుకు గ్రామ పెద్దలు పోతుల సంగారెడ్డి కుటుంసభ్యులు కలిసి విశ్వనాథ్ గురుస్వామి యగు నాకు సన్మానించడం ఎంతో ఆనందం కలిగిందనితెలిపారు. గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డివెంకట్ రెడ్డి, శివరావు , పోతుల సంగారెడ్డి కుటుంబ సభ్యుల పాల్గొన్నారు.